ప్రభుత్వ దవాఖాన అప్పుడెట్లుండే..

ఇప్పుడెట్లయింది..

- జగిత్యాల బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్
- జిల్లా కేంద్రంలోని పూసాల సంఘం ఆత్మీయ సమ్మేళనం
- ఆశీర్వదించండి.. పూసల కులస్తుల సమస్యలు పరిష్కరిస్తానని హామీ

కలెక్టరేట్: పూసాల సంఘం ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న సంజయ్‌కుమార్

సారంగాపూర్ : బీర్‌పూర్‌లో పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల కలెక్టరేట్, నవంబర్ 5: పాత బస్టాండ్ వద్ద ఉన్న ప్రభుత్వ దవాఖాన అప్పుడెట్లుండె.. ఇప్పుడెట్లయిందో చూడాలని జగిత్యాల బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ అన్నారు. పాత బస్టాండ్‌లో ఇరుగ్గా ఉన్న ప్రభుత్వ దవాఖానను అభివృద్ధి చేశానని, రూ.500 కోట్లతో ప్రభుత్వ మెడికల్ కళాశాలను ఏర్పాటు చేయించి పేద ప్రజల చెంతకు సర్కారు వైద్యాన్ని తెచ్చామని స్పష్టం చేశారు. జిల్లా కేంద్రంలోని దేవీశ్రీ గార్డెన్‌లో ఆదివారం పూసాల సంఘం ఆత్మీయ సమ్మేళనం జరిగింది. జగిత్యాల నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పాత బస్టాండ్ వద్ద సరైన వసతులు లేక ఇరుకైన భవనంలో ప్రభుత్వ దవాఖాన ఉండేదని, దీనిని సంపూర్ణంగా అభివృద్ధి చేశామని చెపాపరు. నేడు సిటీస్కాన్‌తోపాటు ఎన్నో రకాల వైద్య పరీక్షలు చేసే స్థాయికి తీసుకువచ్చామన్నారు. ఎమ్మెల్సీ కవిత సహకారంతో ప్రభుత్వ దవాఖానలో కిడ్నీ రోగుల కోసం డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేశామని, ధరూర్ క్యాంపులో 100 పడకలతో నూతన దవాఖానను నిర్మించామని అదేవిధంగా 650 పడకల సామర్థ్యం గల ప్రభుత్వ మెడికల్ కళాశాలను సైతం తీసుకువచ్చామన్నారు. పేద, మధ్య తరగతి విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో ఉచిత విద్యనందించే ఉద్దేశంతో గురుకుల పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేశామన్నారు. చిరు వ్యాపారాలు చేసుకుంటూ జీవించే పూసల కులస్తుల సమస్యలు తనకు తెలుసని, సమస్యలను పరిష్కరిస్తానని, టీఆర్‌నగర్‌లో పూసల సంఘ జిల్లా భవనానికి 20గుంటల స్థలాన్ని కేటాయిస్తామని హామీ ఇచ్చారు. త్వరలో ప్రతి మహిళకు రూ. 3వేల పెన్షన్‌ను అందిస్తామని, కేసీఆర్ బీమా పేరుతో ప్రతి పేద వ్యక్తికి రూ.5 లక్షల బీమా అందిస్తామని, దశల వారీ గా ప్రభుత్వం పెన్షన్ మొత్తాన్ని పెంచుతామన్నారు. ప్రతిపక్షాలు చెప్పే మాటలు నమ్మవద్దని, మరోసారి కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ ప్రభుత్వానికి అవకాశం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో తొలిప్రేమ శ్రీనివాస్, చైని సురేందర్, కిషన్, నగేశ్, తిరుమలేశ్, తిరుపతి, నవీన్, తన్నీరు పవన్, దీపక్, సంపత్, అనిల్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో 30 మంది చేరిక

సారంగాపూర్, నవంబర్ 5: బీర్‌పూర్ మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీ నర్సింహ స్వామి ఆలయ చైర్మన్ నేరెల్ల సుమన్ గౌడ్ ఆధ్వర్యంలో జగిత్యాల బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ సమక్షంలో 30 మంది యువకులు బీఆర్ఎస్‌లో చేరారు. ఆదివారం బీర్‌పూర్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కొత్త, పాత అనే తేడా లేకుండా పార్టీ అధికారంలోకి వచ్చే విధంగా అందరూ కలిసికట్టుగా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రచారం చేస్తున్న నాయకులు

కారు.. ప్రచార జోరు

- గ్రామాల్లో జగిత్యాల బీఆర్ఎస్ అభ్యర్థి సంజయ్ గెలుపు కోసం విస్తృత ప్రచారం
- హస్నాబాద్‌లో పాల్గొన్న జడ్పీ చైర్‌పర్సన్, ఎమ్మెల్యే సతీమణి

బీడీ కార్మికురాలిని ఓటు అభ్యర్థిస్తున్న కౌన్సిలర్ ధర్మరాజు

జగిత్యాల, నవంబర్ 5: జగిత్యాల నియోజకవర్గంలో బీఆర్ఎస్ ప్రచారం జోరుగా సాగుతున్నది. ఆ పార్టీ అభ్యర్థి సంజయ్‌ను గెలిపించాలని శ్రేణులు విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. జిల్లా కేంద్రంలోని 34వార్డులో బీఆర్ఎస్ కౌన్సిలర్ పిట్ట ధర్మరాజు ఆధ్వర్యంలో ఆదివారం ప్రచారం నిర్వహించారు. వార్డు లో ఇంటింటికీ తిరుగుతూ కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను మహిళలు, వృద్ధులకు వివరించారు. బీఆర్ఎస్‌నే గెలిపించాలని విన్నవించారు. కార్యక్రమంలో వార్డు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సంగంపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు, కార్యకర్తలు

జగిత్యాల రూరల్, నవంబర్ 5: సంగంపల్లి గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు బైరి మహేశ్ యాదవ్, వినోద్, మల్లయ్య, గంగాధర్, కమలాకర్, మీనయ్య, గంగన్న, వెంకటేశ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జగిత్యాల, నవంబర్ 5: అంతర్గాం గ్రామ ముదిరాజ్ సంఘం సభ్యులు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంజయ్ కుమార్‌కు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులను అభినందించి తన గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ బోనగిరి నారాయణ, రైతు బంధు సమితి మండల కన్వీనర్ నక్కల రవీందర్ రెడ్డి, ఉపసర్పంచ్ నోముల శేఖర్ రెడ్డి, జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు పులి నర్సయ్య పాల్గొన్నారు.

రాయికల్, నవంబర్ 5: జగిత్యాల బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌కు మద్దతుగా పట్టణంలోని పలు వార్డుల్లో, కిష్టంపేట, శ్రీరాంనగర్ గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఆదివారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పథకాలు, మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ ఎమ్మెల్యేగా డాక్టర్ సంజయ్ కుమార్‌కు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

రాయికల్: కిష్టంపేటలో ఇంటింటా ప్రచారం చేస్తున్న నాయకులు

కండ్ల ముందే అభివృద్ధి

- జగిత్యాల అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తున్న సంజయ్‌కుమార్‌ను గెలిపించండి
- జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత
- జగిత్యాల అర్బన్, రూరల్, సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల మున్నూరుకాపుల ఆత్మీయ సమ్మేళనం

జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత

జగిత్యాల/ సారంగాపూర్, నవంబర్ 5: బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి కండ్లముందే కనిపిస్తున్నదని జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని బీఎల్ఎన్ గార్డెన్స్‌లో జగిత్యాల రూరల్, అర్బన్ మండలాల మున్నూరు కాపు కుల బాంధవులతో, సారంగాపూర్ మండలకేంద్రంలో సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల మున్నూరు కాపుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దావ వసంత ఆయాచోట్ల మాట్లాడుతూ, రాష్ట్రం దేశంలోనే అన్ని రంగాల్లో అగ్రస్థానంలో ఉందని అన్నారు. సీఎం కేసీఆర్ రాష్ట్రంలో అన్ని రంగాలను సమానంగా చూస్తూ అభివృద్ధి, సంక్షేమంలో ఎక్కడా లేని విధంగా పలు పథకాలను అమలు చేస్తున్నారని అన్నారు. ప్రజల బాగుకోసం నిరంతరం శ్రమిస్తూ సమస్యల పరిష్కరానికి కృషి చేస్తున్న నాయకుడు సీఎం కేసీఆర్ అని కొనియాడారు. జగిత్యాల నియోజక వర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఎంతగానో కృషి చేస్తున్నారని అన్నారు. సీఎం కేసీఆర్ సహకారంతో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ జగిత్యాలను జిల్లా కేంద్రంగా మార్చి అభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు. అలాంటి నాయకుడిని మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌కు పూర్తి సహకారం అందిస్తామని ఏకగ్రీవ తీర్మానం చేసి ప్రతిజ్ఞ చేశారు. సమావేశంలో అర్బన్ మండల ఎంపీపీ ములాసపు లక్ష్మి, సర్పంచులు తిరుపతి, నాడెం రత్నమాల శంకర్, ఎంపీటీసీ చిత్తారి స్వప్న-శ్రీనివాస్, ప్యాక్స్ వైస్‌చైర్మన్ సురేందర్, ఉప సర్పంచులు మహేశ్, తిరుపతి మున్నూరు కాపు సంఘం నాయకుడు హరి అశోక్ కుమార్, మున్నూరు కాపు నాయకులు, కుల బాంధవులు పాల్గొన్నారు. సారంగాపూర్‌లో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీలు కోల జమున, ములాసపు లక్ష్మి, జడ్పీటీసీ మేడిపెల్లి మనోహర్ రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గుర్రాల రాజేందర్ రెడ్డి, వైస్ ఎంపీపీ సొల్లు సురేందర్, విండో చైర్మన్ గురునాథం మల్లారెడ్డి, రైతుబంధు సమితి మండల కన్వీనర్ కోల శ్రీనివాస్, ఎంపీటీల ఫోరం అధ్యక్షుడు జోగిని పెల్లి సుధాకర్ రావు, మండల యూత్ అధ్యక్షుడు సిలివేరి మదన్ కుమార్, మున్నూరుకాపు సంఘ నాయకులు పాల్గొన్నారు.

హస్నాబాద్‌లో మహిళ ను ఓటు అభ్యర్థిస్తున్న వసంత, రాధిక, నాయకులు

అభవృద్ధి చేసేవారికి మద్దతివ్వాలి

జగిత్యాల రూరల్, నవంబర్ 4: ప్రజలు అభివృద్ధి చేసే వారికే మద్దతివ్వాలని జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత-సురేశ్ అన్నారు. ఆదివారం జగిత్యాల అర్బన్ మండలంలోని హస్నాబాద్ గ్రామంలో దావ వసంత, ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఎమ్మెల్యే సతీమణి రాధిక బీఆర్ఎస్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజల బాగుకోసం నిరంతరం శ్రమిస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి అండగా ఉండాలని కోరారు. రెండోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లక్ష్మణ్, ఎంపీటీసీ మల్లారెడ్డి, గ్రామాధ్యక్షుడు వెంకటేశ్, ఆంజనేయ స్వామి, ఆలయ చైర్మన్ వెంకట్రావు, వార్డు సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.